ప్రజాశక్తి
గురువారం 19 సెప్టెంబర్ 2024

సహకార సంఘాల్లో నిధుల గోల్‌మాల్

◆ రైతుల రెన్యువల్ వడ్డీ నగదు స్వాహా
◆ లబోదిబోమంటున్న రైతన్నలు
◆ విచారణను సైతం తొక్కిపెట్టే కుట్ర

ప్రజాశక్తి-కదిరి టౌన్

సకాలంలో వర్షాలు కురవక పెట్టిన పెట్టుబడులు చేతికందక వ్యవసాయం జూదంలో రైతులు కొట్టు మిట్టడుతూ అప్పుల ఉబిలో కూరుకుపోతున్నారు. ఇలాంటి సమయంలో పంట పెట్టుబడి సాయం కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఆశ్రయిస్తున్నారు. ప్రయివేటు వ్యక్తుల అయితే ఇబ్బందులకు గురి చేస్తారని సహకార సంఘాల్లో రుణం తీసుకుంటే అక్కడ కూడా ఇబ్బందులు తప్పడం లేదు. కదిరి సహకార సంఘాల్లో కొందరు సిబ్బంది చేతివాటం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. సహకార సంఘాల్లో సిబ్బంది, గతంలో సొసైటీ డైరెక్టర్లు కుమ్మక్కై నిట్టనిలువు దోపిడీ చేసినట్లు రైతులు వాపోతున్నారు. గతేడాది తీసుకున్న రుణం రెన్యువల్ కోసం గత మే నెలలో వడ్డీ చెల్లించినా సహకార సిబ్బంది చేతివాటం ప్రదర్శించి సకాలంలో రెన్యువల్ చేయలేదు. దీంతో రైతులకు అదనపు వడ్డీ భారం పడడమే కాకుండా, కొత్త రుణం మంజూరు కావడం లేదు.

కదిరి డివిజన్‌లోని కదిరి రూరల్ మల్లయ్యగారిపల్లిలో 10, గొల్లొల్లచెరువు, నల్లచెరువు ఎస్.మొలకల పల్లిలో 36, తలుపుల, నబులపులకుంట మండలంలో 28 మంది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో వ్యవసాయ పంట పెట్టుబడి కోసం పంట రుణాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. వారు తీసుకున్న పంట రుణాలు రెన్యువల్‌కు సంబంధించి సకాలంలో గత మే నెలలో వడ్డీ చెల్లించారు. ఇక్కడే సమకార సిబ్బంది చేతివాటం ప్రదర్శించినట్లు తెలుస్తోంది. రైతుల నుంచి తీసుకున్న వడ్డీ సొమ్ముకు సంబంధించి రశీదు ఇచ్చి ఆ మొత్తం సహకార సంఘానికి చెల్లించకుండా వారే స్వాహా చేసినట్లు సమాచారం. రైతులకు కంటితుడుపుగా అప్పట్లో కంప్యూటర్లో రెన్యువల్ చేసినట్లు చూపించారు. వాస్తవంగా రైతుల వడ్డీ తీసుకున్న సిబ్బంది రెన్యువల్‌కు జమ చేయకుండా వాడేసుకున్నట్లు తెలుస్తోంది. వడ్డీ చెల్లించినా కూడా రెన్యువల్ బకాయి ఉన్నట్లు చూపించడంతో రైతులు లబోదిబో మంటున్నారు.

విచారణను తొక్కిపెట్టే కుట్ర

సహకారం సంఘంలో నెలకొన్న గోల్‌మాల్ వ్యవహారం తెలుసుకున్న కొందరు రైతులు సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన అధికారులు నెలన్నర క్రితం విచారణ అధికారిని నియమించారు. విచారణ అధికారిని నియమించినప్పటికీ తమ బాగోతం బయట పడుతుందన్న ఆలోచనతో కిందిస్థాయి సిబ్బంది విచారణ అధికారికి ఏమాత్రం సహకరించనట్లు సమాచారం. చేసేది లేక విచారణ అధికారి సైతం మిన్నకుండిపోయారు. ఇలా అధికారులు, సిబ్బంది నిర్లక్ష్య, అవినీతి వ్యవహారంతో ఈ ఏడాది రైతుల రుణాలు రెన్యువల్ కాలేదు. ఈ ఏడాది పెట్టుబడి సాయం కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఆశ్రయిస్తే గత ఏడాది తీసుకున్న రుణానికి రెన్యువల్ కానందును కొత్త రుణం మంజూరు చేసేది లేదని అక్కడి అధికారులు తేల్చి చెబుతున్నారు. తాము వడ్డీ చెల్లించామని రైతులు ప్రశ్నిస్తున్నా వారి బాధను పట్టించుకునే వారు కరువయ్యారు. ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సహకారం సంఘం అవినీతి గోల్‌మాల్‌పై సమగ్ర విచారణ చేపట్టాలని బాధిత రైతులు కోరుతున్నారు.

అక్రమాలపై విచారణ చేయండి

సహకార సంఘాల్లో రైతుల రుణాలకు సంబంధించిన అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేసి, వాస్తవలు బయటకు తేవాలి. రైతులు తీసుకున్న రుణానికి సంబంధించి రెన్యూవల్ నిమిత్తం వడ్డీ చెల్లించినా కొందరు అధికారులు దానిని పక్కదారి పట్టించారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉన్నతాధికారులు విచారణ జరిపించి రైతులకు న్యాయం చేయాలి. అవకతవకలకు పాల్పడిన సహకార సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

బడా సుబ్బిరెడ్డి,
రైతుసంఘం జిల్లా కార్యదర్శి.

ఎట్టకేలకు నేడు ఐఎబి

◆ సాగు, తాగునీటి అవసరాలపై చర్చ ◆ హాజరు కానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సాగునీటి సలహా మండలి (ఐఎబి) సమావేశం ఎట్టకేలకు గురువారం జరుగనుంది. ఈ మేరకు తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఎస్ఇ రాజశేఖర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంత్రుల పర్యనటలూ ఖరారు కావడంతో నేడు సమావేశం జరుగనుంది. ఈ ఏడాది తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు 26 టిఎంసిలు వచ్చే అవకాశముందని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందులో పది టిఎంసిలు తాగునీటి అవసరాలకుగానూ తక్కినవి సాగునీటికి అవసరాలకు అని ప్రతిపాదించారు. లక్ష ఎకరాల ఆయకట్టుకు ఆరుతడికి ప్రతిపాదించారు.

ముందస్తు సమాచారమేదీ.?

సాగునీటికి కేటాయింపులు అయితే అధికారులు ప్రతిపాదనలను ముందుగానే చేసినప్పటికీ ఏ కాలువకు ఎప్పుడు నీటిని విడుదల చేస్తారన్న దానిపై ఖరీఫ్ ముగుస్తున్నా తేదీలు ఖరారవలేదు. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ, గుంతకల్లు బ్రాంచ్ కాలువలకు జులై, ఆగస్టు నెలల్లోనే వదిలారు. దీంతో ఎగువనున్న రైతులకు పెద్దగా సమస్య రాలేదు. దిగువనున్న మిడ్‌పెన్నార్ ఉత్తర, దక్షిణ కాలువల కిందనున్న ఆయకట్టు రైతులకు మాత్రం అయోమయంలో నెట్టేశారు. పంట పెట్టుకోవాలో లేదో తెలియని అయోమయంలో పడ్డారు. ఎందుకంటే నీరు ఇస్తారో లేదో అన్నది ఇప్పటి వరకు స్పష్టతనివ్వలేదు. ఇక సీజన్ ముగుస్తున్న సమయంలో ఐఎబి సమావేశం నిర్వహించి తేదీలు ప్రకటిస్తే పంటల సాగు ఎలా సాధ్యమన్న ప్రశ్న రైతుల నుంచి వ్యక్తమవుతోంది. ఈ కాలువల కింద సుమారు 38 వేల ఎకరాలకు ప్రతిపాదించారు. సీజన్ ముగిసాక తేదీలు ప్రకటిస్తే పెద్దగా ప్రయోజనం ఉండదన్న విమర్శా వ్యక్తమవుతోంది.

హంద్రీనీవా పరిస్థితీ అంతే...

హంద్రీనీవా కింద ఎటా ఉమ్మడి అనంతపురం జిల్లాకు నీరొస్తోంది. వచ్చిన నీటి వినియోగంపై ఏ ప్రణాళిక ఉండటం లేదు. ఈసారి ఇప్పటి వరకు 3.8 టిఎంసిల వరకు నీరొచ్చింది. దీని వినియోగంపై సాగునీటి సలహా మండలి సమావేశంలోనూ చర్చ ఉండటం లేదు. బలమున్న వారికే నీరన్నట్టుగా నేతల ఒత్తిడి అనుగుణంగా కేటాయింపులు జరుపుతున్నారు. దీని కింద ఆయకట్టును ఇప్పటికీ స్థిరీకరించలేదు. ఎందుకంటే పంట కాలువల నిర్మాణం పూర్తవకపోవడంతో వచ్చిన నీళ్లను చెరువులకు మళ్లిస్తున్నారు. ఈ మళ్లింపులపై ఎటువంటి మదింపుల్లేవు.

కాలువల పరిస్థితి దయనీయం

అత్యల్ప వర్షపాతం కలిగిన అనంతపురం జిల్లాకు సాగునీటిని అందించే పంట కాలువల పరిస్థితి దయనీమంగా ఉంది. ప్రధానంగా తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ తక్షణ మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. దీనికి రూ.30 కోట్లు అవసరం అవుతాయి. ఈ నిధులను గడిచిన ఐదేళ్లుగా విడుదల చేయలేదు. హంద్రీనీవా వెడల్పు పనులనూ ఆపేశారు. నేడు జరుగుతున్న ఐఎబిలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా పాల్గొంటున్నందున ఆయన ఈ అంశాలను పరిశీలిస్తే బాగుంటుందనే అభిప్రాయం జిల్లా రైతుల నుంచి వ్యక్తం అవుతోంది.

నేటి నుంచి ఆఖరి మ్యాచ్‌లు

ఆర్డీటీ మైదానంలో సూర్యకుమార్ సాధన

ప్రజాశక్తి-అనంతపురం

దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో ఇండియా ఏ, బీ, సీ, డీ టీమ్ క్రీడాకారులు బుధవారం ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో ప్రాక్టీసు ముమ్మరంగా చేశారు. దీంతో స్పోర్ట్స్ విలేజ్‌లో ఆటగాళ్ల సందడి నెలకొంది. ఇండియా స్టార్‌బ్యాట్స్‌మెన్ సూర్యకుమార్ యాదవ్ నెట్స్‌లో ముమ్మర సాధన చేశారు. సూర్యతో పాటు మయాంక్ అగర్వాల్, అభిమన్య ఈశ్వరన్, ముషీర్ ఖాన్, తనూష్ కోటియన్, రింకూ సింగ్, కెఎస్.భరత్ తదితర క్రీడాకారులు నెట్స్‌లో బ్యాటింగ్, బౌలింగ్ ప్రాక్టీసులో నిమగ్నమయ్యారు. దులీప్ ట్రోఫీ విజేతగా నిలిచేందుకు జట్లు పోటాపోటీగా తలపడనున్నాయి.

పారదర్శకంగా ఉచిత ఇసుక సరఫరా

సిసి రేవు, పీసీ రేవు నుంచి ఇసుక సరఫరాకు అనుమతి - కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-బత్తలపల్లి

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక సరఫరాకు కలెక్టర్ టిఎస్.చేతన్ నూతన మార్గదర్శకాలను సూచించారు. బుధవారం నాడు సత్యసాయి కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నుంచి ఇసుక ఆన్‌లైన్ దరఖాస్తు విధానంపై అన్ని మండలాల సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులు, మైనింగ్, జియాలజీ అధికారి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం నుంచి ఉచిత ఇసుక విధానంలో కొత్త మార్గదర్శకాల మేరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు, పంపిణీ విధానం చేపట్టాలన్నారు. ప్రజలు ఉచిత ఇసుక కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. పూర్తి పారదర్శకత, జవాబుదారీతనంతో ఉచిత ఇసుక పంపిణీ జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆన్‌లైన్ ద్వారానే లారీ యాజమాన్యాలు వారి వాహనాలను రిజిష్టర్ చేసుకోవాలన్నారు. అక్రమ ఇసుక రవాణాకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జీపీఎస్ కలిగిన గనుల శాఖ వద్ద రిజిస్టర్ చేసుకున్న వాహనాల్లోనే ఇసుక రవాణాకు అనుమతించాలన్నారు. ప్రతి స్టాక్ యార్డ్ వద్ద సిసి కెమెరాలు, పోలీసు, రెవెన్యూ ,మైనింగ్ శాఖ అధికారులు ఉండేలా చూడాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు లోడింగ్ చేపట్టే విధంగా ఉండాలన్నారు. రోజుకు 60 వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల్లోని పెద్ద చిగుళ్ల రేవు, చిన్నచిగుళ్లరేవు ఇసుక స్టాక్ యార్డ్ నుంచి వినియోగదారులకు ఇసుక సరఫరా చేయనున్నట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

తమ స్థాయిలో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించి ఆశ వర్కర్లకు న్యాయం చేస్తామని శ్రీ సత్యసాయి జిల్లా ఆరోగ్య, వైద్యాధికారి డాక్టర్ మంజువాణి పేర్కొన్నారు. గత కొంతకాలం నుండి జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్ల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తున్నా ఎలాంటి ఫలితం లభించకపోవడంతో ధర్నాలు సైతం నిర్వహించారు. ఈ తరుణంలో జిల్లా వైద్యాధికారులు సిఐటియు నాయకులు, ఆశ వర్కర్లతో బుధవారం జాయింట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబశివ ఆశ వర్కర్ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా జిల్లాలోని పలు పిహెచ్‌సిల్లో ఆశా వర్కర్లతో వెట్టిచాకిరి చేయించడమే కాక వారిపై లేనిపోని నిందలు మోపుతున్నారని అన్నారు. పట్నం పిహెచ్‌సిలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలను ప్రస్తావించారు. నాణ్యమైన యూనిఫాం ఆశాలకు అందివ్వాలని కోరారు. సచివాలయాల్లో ఆశ వర్కర్లు రెండు చోట్ల మ్యాపింగ్ అయ్యారని అది సరి చూడాలని, ఆశలకు స్టేషనరీ రికార్డులను తక్షణ అందించాలని కోరారు. వీటన్నింటినీ జిల్లా అధికారులు మినిట్స్ బుక్ లో నమోదు చేసి వెంటనే పరిష్కార మార్గాలు చూపుతామని తెలిపారు. తమ పరిధిలో ఉన్న వాటిని ఇక్కడే పరిష్కరించి మిగిలిన వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐఒ నాగేంద్ర నాయక్, డిసిఎం త్రిలోక్నాథ్, డిపిహెచ్ఒ వీరమ్మ, సీనియర్ అసిస్టెంట్ బాబా, ఆఫీస్ సూపరింటెండెంట్ ఉదయ్ కుమార్, సూపరింటెండెంట్ నాగభూషణం, డిపిఎం కుళ్లాయప్ప నాయక్, ఎస్ఒ కళాధర్, డిటిసి తిప్పయ్య, జిల్లా అధికారులు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు త్రివేణి ,సౌభాగ్య, ఆఫీస్ బేరర్లు, రాధా మంజుల వరలక్ష్మి కళావతి సిపిఎం కార్యాలయ ఆఫీస్ బ్యార ర్ సిద్దు ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేష్‌తో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వందమందికి పైగా ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాల రహిత సమాజమే లక్ష్యం

ప్రజాశక్తి - నల్లచెరువు

బాల్య వివాహరహిత సమాజమే లక్ష్యమని రూరల్ ఎన్విరాల్‌మెంట్ డెవలప్మెంట్ సొసైటీ కోఆర్డినేటర్ గిరిజ అన్నారు బుధవారం స్థానిక కస్తూరిబాయ్ పాఠశాలలోని విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో బాలల అక్రమ రవాణా బాల్య వివాహాలు అత్యాచారాలు ఎక్కువయ్యాయని అన్నారు. దీనిని నిర్మూలించాల్సిన అవసరం ఉందని సంస్థ కోఆర్డినేటర్ మనోహర్ అన్నారు. కదిరి పరిధిలో ఉన్న వివిధ మండలాల్లో ఆడపిల్లలు అక్రమ రవాణా జరిగే అవకాశం ఎక్కువగా ఉందని దీనిని నిర్మూలించడం కోసం ఆడపిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒ శిరీష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల పంటల సాగుపై అవగాహన

ప్రజాశక్తి - గుడిబండ

గుడిబండలోని వెలుగు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాగి, ఇతర చిరుధాన్యాల సాగు పంటల సాగుపై రైతులకు ఎఒ నరేష్ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏడీఏ సనావుల్లా, ఏవో అబ్దుల్ అలీ మాట్లాడుతూ రాగి పంట సాగు పద్ధతులను సస్యరక్షణ విధానాన్ని రైతులకు అవగాహన కల్పించారు. బూదిపల్లి గ్రామంలో రైతు రామకష్ణ ప్రసాద్ ప్రకతి వ్యవసాయ పద్ధతులు పాటించి పండించిన ఏ గ్రేడ్ మోడల్ కూరగాయల పంటను పరిశీలించి రైతుకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రం అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - మడకశిర

మండల పరిధిలోని కల్లుమర్రి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి పైప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు సర్పంచి గంగమ్మ నాగరాజు తెలిపారు. కాలనీలో తీవ్ర త్రాగునీటి సమస్య ఉన్న దృష్ట్యా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టినట్లు చెప్పారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి - రొద్దం

ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న పెద్ద గువ్వలపల్లి జడ్.హెచ్.ఎస్ స్కూల్ ఉపాధ్యాయురాలు సరస్వతమ్మను బుధవారం సన్మానించారు. దొడగట్ట జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయులు ఈసందర్భంగా ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుజాత, రవికృష్ణ, వెంకటస్వామి, ఆంజనేయులు, ఆదినారాయణ, సాయి లక్ష్మి, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.



సరస్వతమ్మను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

ప్రజాశక్తి-హిందూపురం

ప్రతి ఒక్కరు వారి ఇష్టమైన వారి పేరుతో ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి గంగప్ప అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంజిఎం పాఠశాలలో కర్నాటకరాష్ట్రం మైసూరుకు చెందిన శాస్త్రజ్ఞులు యోగేంద్ర, టెక్నికల్ అధికారి శ్రీనివాస్‌లతో కలసి ఏర్పాటు చేసిన సమావేశంలో పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గంగప్ప పర్యావరణంపై పాట పాడి అందరిని అలరించారు. ఈ సందర్భంగా వారు పర్యావరణ గురించి వివరించారు. పర్యావరణాన్ని ఏ విధంగా కాపాడుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం రమణ, ఎంఇఒ -2 ప్రసన్నలక్ష్మి, పిడి లోకేంద్రనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెమిస్టర్ ఫీజు గడువు పెంచాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-హిందూపురం

శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం వారు నిర్వహిస్తున్న మెగా సప్లమెంటరీ సెమిస్టర్ ఫీజుల గడువు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి కోరారు. 2015 సంవత్సరం నుండి 2019 వరకు ఉన్న డిగ్రీ విద్యార్థుల సౌకర్యార్థం మెగా సప్లిమెంటరీ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అయితే పరీక్ష ఫీజు చెల్లింపు గడువు బుధవారం నాటికి ముగుస్తుందన్నారు. ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిన వారితో పాటు పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని సెమిస్టర్ ఫీజుల గడువును పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-హిందూపురం

ప్రముఖ విద్యావేత్త, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు హిందూపురం పట్టణంలో సప్తగిరి కళాశాల ప్రిన్సిపల్ శివ శంకర రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక కొట్నూరులోని నిర్మలా వద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 150 మంది విద్యార్థులకు చిత్రలేఖన పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, జూనియర్ కళాశాల మంజునాథ్, కళాశాల పాలనాధికారి గంగిరెడ్డి, అగ్నిమాపక అధికారి ప్రభాకర్, ఉపాధ్యాయులు ఈశ్వర రెడ్డి, ప్రేమ, నారాయణస్వామి, శేఖర్, లక్ష్మీదేవి, మక్తర్ ,ప్రభాకర్, వసుధ,ధనలక్ష్మి ,అంజనమూర్తి, ప్రమీద, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడా విజేతలకు సన్మానం

ప్రజాశక్తి - మడకశిర రూరల్

యుటిఎఫ్ 50 వసంతాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఇటీవల మడకశిర ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రీడలలో విజేతలుగా నిలిచిన రేకులకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వేదాచలం నారాయణస్వామిని బుధవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గిరిజ, యుటిఎఫ్ నాయకులు మహాలింగప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాష దినోత్సవం

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

పట్టణంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలోకళాశాల ఐక్యూ ఏసి కో ఆర్డినేటర్ యశోద రాణి మాట్లాడుతూ హిందీ భాష ప్రాముఖ్యతను వివరించారు. హిందీ అధ్యాపకులు హరి ప్రసాద్ హిందీ భాష ప్రాముఖ్యతను, విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రతాప్, రామన్న, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాక్ గుర్తింపుపై హర్షం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని ఎన్ఎస్‌పిఆర్ మహిళా డిగ్రి కళాశాలకు ఇటీవల న్యాక్ లో ఎ గ్రేడ్ గుర్తింపు లభించింది. దీనిపై హర్షం వ్యక్తం చేస్తు బుధవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి ఆద్వర్యంలో అద్యాపకులు, విద్యార్థినీలు పట్టణ పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటేశులు, ఐక్యూ.ఎసి. సమన్వయకర్త డాక్టర్ శ్రీలక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ యశోద, శ్రీధర్, భోజప్ప, పార్వతి, రవి నాయక్, సరస్వతి, ప్రకాష్ రావు, సీనియర్ అసిస్టెంట్ నరసింహులతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని ఎస్ డి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదినం సందర్భంగా పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, కళాశాల సిబ్బంది బుధవారం రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రకాష్ రెడ్డి ,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున రెడ్డి, ఐటిఐ ప్రిన్సిపల్ సుధాకర్, వెంకట శివారెడ్డి, సురేష్ ,కదిరి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే లక్ష్యం : మాజీమంత్రి పల్లె

పుట్టపర్తి రూరల్ : ఊపిరి ఉన్నంతవరకు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.పల్లె జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం పుట్టపర్తి లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి రామలక్ష్మణులు ఆధ్వర్యంలో వందలాదిమంది అభిమానులు ఘనంగా స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు.తెలుగు యువత ఆధ్వర్యంలో పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఎదురుగా తెలుగు యువత నాయకులు అంబులెన్స్ రమేష్ ,గంగాధర్ ,చలపతి, రామగిరి శేఖర్, జనార్దన, కొనప్ప, వైవి చౌదరి, కిరణ్ ఆధ్వర్యంలో 60 మంది ప్రభుత్వ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు జయప్రకాశ్ ఆధ్వర్యంలో భారీ గజమాలతో సత్కరించారు. సామకోటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పల్లె రఘునాథ్ రెడ్డి మహాగని మొక్క నాటారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE & J.M.F.C. AT BAGEPALLI

O.S.No:67/2013

Between:

Smt. P. Govindamma D/o. late Venkatappa W/o. P. Narayanappa, Since deceased by her LRs ...**Plaintiff**

a) Smt. Nagalakshmamma D/o late Govindamma W/o Lakshmi Reddy Aged about 65 years, R/at. Pullagarapalli village Kothaundurnu post, Bagepalli taluk Chickballapur district.

b) Sri. P. Narasimha Reddy S/o late Govindamma Aged about 60 years,

c) Smt. Siddamma D/o late Govindamma Aged about 58 years,

d) Sri. Nanji Reddy S/o late Govindamma Aged about 55 years,

e) Sri Narappa Reddy S/o late Govindamma Aged about 52 years,

LRs (b) to (e) of the plaintiffs are R/at # 13/234-A, Gokulam, Puttaparthi, Andrapradesh

-V/S-

Sri. Govinda Reddy S/o. late Byappa Reddy @ Channaiah, Dead by LRs & Others ...**Defendants**

D-20 Sri. Gopal Reddy S/o Bavaiahgari Narayana Reddy & Kamakshamma Aged about 52 years, R/at Yenamulapalli Village, PutaParthi Mandalam Sathya Sai District Andra Pradesh.

D-22 Smt. Sujathamma D/o Late Venkatesh Reddy Aged about 40 years R/at Guluru Village & Hobli Bagepalli Taluk, Chickballapur District.

D-24 Smt. Padmamma D/o Late Narayanamma W/o Jayaramareddy Aged about 45 years Fair price depot owner R/at: Guluru Village, Bagepalli Taluk, Chickballapur District.

D-25 Sri. Shankar Reddy S/o Late Subbi Reddy Aged about 45 years R/at: Behind Madarasa School, Gantamvaripalli Village, Bagepalli Taluk, Chickballapur District.

D-32 Sri. Raghunath Reddy S/o Byamma Aged about 48 years R/at: Chinnappa reddipalli Village, Munumadagu Post, Penukonda Mandalam, Sathya Sai District, Andhra Pradesh.

DRAFT PAPER PUBLICATION

Notice to the defendant No 20 22 24 25 & 32 Under Order 5 Rule 20 of the Code of Civil Procedure.

Whereas, the Plaintiff had filed the suit for partition and separate possession in respect of the plaint schedule property against the defendant.

You the defendant No.20, 22, 24, 25 & 32 are herein directed to appear in the above said court in person or through pleader duly instructed and able to answer d all Material questions raising in the suit or to asccompanied by Some person able to answer all such questions on the day of on :21/09/2024 at 11.00 Clock in forenoon.

Take notice that in default of Your appearance determine before mentioned in the suit, it will be heard an de ex-parte.

Given under no, hapd and seal of the court on the day of the court on the of 17/08/2024.

SCHEDULE

1.Sy No. 416/2 measuring 2-04 guntas, assessed at Rs. 3.17, bounded on:-
East by : Land of Sukala Narasirnhaiah,
West by: Halla,
North by:Land of B.V. Sudakara Reddy,
South by :Land of Balakrishna Reddy.

2.Sy No. 416/4 measuring 1-39 guntas, assessed at Rs. 3.00, bounded on:-
East by : Land of Sukala Narasimhaiah,
West by : Halla,
North by : Land of Adinarayana Reddy,
South by : Land of Venkatashamy Reddy.

3.Sy No. 416/6 measuring 2-07 guntas, assessed at RS. 2.63, bounded on:-
East by : Halla,
West by : Halla,
North by : Land of Venkatashamy Reddy,
South by : Land of Venkata Reddy.

4.Sy No. 418/7 measuring 0-35 guntas, assessed at Rs. 1.28, bounded on:-
East by : Land of B.V. Sudhakara Reddy,
West by : Halla,
North by : Land of G.S. Ramireddy Reddy,
South by : Land of Vema Reddy

5.Sy No. 419/6 measuring 0-12 guntas, assessed at Rs.0.76, bounded on:-
East by: Land of Ediga Sudhakara,
West by: Land of Subbanna,
North by :Land of Lakshminarayanamma,
South by :Land of Ediga Sudhakara.

6.Sy No. 418/1 measuring 0-20 guntas, assessed at Rs. 1.74, bounded on:-
East by : Land of G. Rayappa,
West by : Land of G.S. Ramireddy,
North by : Land of Ramireddy,
South by : Land of Sudhakara Reddy.

7.Sy No. 418/4 measuring 0-05 guntas, assessed at Rs. 0.25, bounded on:-
East by Land of K. Verna Reddy,
West by : Land of G.S. Ramireddy
North by : Land of B.V. Sudakara Reddy,
South by : Land of G.S. Rama Reddy.

8.Sy No. 470/6 measuring 0-22 guntas, assessed at Rs. 1.47, bounded on:-
East by: Land of Gangaiah,
West by : Adinarappa
North by : Land of Narasimhaiah,
South by: Rajakaluve.

Item No.1 to 8 of the suit properties are situated at Bagepalli village, kasaba hobli, Bagepalli taluk.

9.Sy No. 7/3 measuring 1-23 guntas, assessed at Rs. 5.22 bounded on:-
East by : Land of G.S. Rami Reddy,
West by : Land of G.S. Rami Reddy,
North by : Halla,
South by : Land of G.S. Rami Reddy.

10.Sy ,No. .7/1 measuring 3-16 guntas, assessed at Rs. 6.19 bounded on:-
East by : Land of G.S. Rami Reddy,
West by : Land of G.S. Rami Reddy,
North by : Halla,
South by : Land of G.S. Rami Reddy.

Item No. 9 & 10 of the suit properties are situated at Yettigaddapalli village, kasaba hobli, Bagepalli taluk.

11.Sy No. 421 measuring 0-26 guntas, assessed at Rs. 1.74, bounded on:-
East by : Land of Subbanna,
West by : Land of Ediga Sudhakar
North by : Land of B.V. Sudakara Reddy,
South by : Halla.

12.Sy No. 581 measuring 0-12 guntas, assessed at Rs. 0.80, bounded on:-
East by: Halla,
West by : Land of Chikkagangaiah,
North by : Rajakaluve,
South by : Land of G.S. Rami Reddy.

Item No.11 & 12 of the suit properties are situated at Bagepalli village, kasaba hobli, Bagepalli taluk.

Address of Advocate.
Sri. K.V. BALAJI,
Advocate,
Chickballapur.

పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం

సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్

విలేకరుల సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటలతోనే సాధ్యమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సత్యసాయి, శ్రీరామిరెడ్డి వాటర్ వర్కర్స్ సమస్యలు పరిష్కారం కోసం 13 రోజులగా వివిధ రూపాలలో ఆందోళన చేయడం జరిగిందని తెలిపారు. సమ్మెకు స్పందించి సత్యసాయి బోర్డ్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు తో చర్చలు జరిపి పెండింగ్‌లో ఉన్న వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, బకాయి వేతనాలకు సంబంధించి రెండు, మూడు విడతలగా చెల్లిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారన్నారు. చర్చలు సఫలం కావడం తో సమ్మె విరమింప చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ బాబావాలి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు జయమ్మ, ప్రాజెక్ట్ కార్యదర్శి బావమ్మ, సెక్టార్ లీడర్లు సావిత్రమ్మ, లక్ష్మీదేవి, మీనా కుమారి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

తుంపర్తి రైతులకు న్యాయం చేయండి

రెవెన్యూ శాఖ మంత్రికి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి

రెవెన్యూ శాఖ మంత్రితో పరిటాల శ్రీరామ్

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ధర్మవరం మండలం తుంపర్తి గ్రామ రైతుల నుంచి గృహ నిర్మాణాల కోసం సేకరించిన భూములకు ఇవ్వాల్సిన పరిహారం గురించి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ రెవెన్యూ శాఖమంత్రితో చర్చించారు. విజయవాడలో రెవిన్యూ శాఖ మంత్రిని కలిసిన పరిటాల శ్రీరామ్ రైతుల సమస్యను వివరించారు. తుంపర్తి గ్రామానికి చెందిన తొంభై మంది నిరుపేద రైతు కుటుంబలనుంచి 210 ఎకరాల భూమిని గృహ నిర్మాణాల కోసం సేకరించారన్నారు. ఒక ఎకరాకు ఐదు లక్షల రూపాయలు పరిహారం చెల్లెస్తామని చెప్పగా కొంతమంది పరిహారం తీసుకోగా మెజారిటీ రైతులు వ్యతిరేకించారన్నారు. వారికి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వకుండానే గృహాలను నిర్మించారన్నారు. దీంతో రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా రైతుల కి న్యాయం చేయమని న్యాయస్థానం ఆదేశించినా ఇంతవరకు ఎలాంటి ప్రయోజనం కలుగలేదన్నారు. గతంలో జిల్లా పర్యటన కి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ధర్మవరం నుంచి పుట్టపర్తి విమానాశ్రయానికి అదే రోడ్డు మార్గంలో వెళుతుండగా రైతులు తమ సమస్య ను విన్నవించు కుందామని అడ్డుకొని ఆపే ప్రయత్నం చేయగా ఆపకుండా వెళ్లి పోవడం తో పాటు వారిపై కేసులు బనాయించారన్నారు. గత ఎన్నికల సమయంలో వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చామని మంత్రికి వివరించారు, ప్రస్తుతం రైతులకు జరిగిన నష్టాన్ని గమనించి వారికి పరిహారాన్ని మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని రెవిన్యూ శాఖ మంత్రి కి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను కొట్టివేయాలని కోరారు. ఈసందర్భంగా మంత్రికి పరిటాల శ్రీరామ్ వినతిపత్రం సమర్పించారు.

మహారాజ రాజశ్రీ సివిల్ జడ్జి,
(సీనియర్ డివిజన్) వారి కోర్టు నందు, కదిరి.
O.S. No.37/2023

చింత ఆదిలక్ష్మమ్మ ...వాది
మరియు
సి.రమేష్ బాబు మరియు ఇతరులు .....ప్రతి వాదులు

1వ మరియు 2వ ప్రతివాదుల హాజరు కొరకు సుమన్ నోటీసు

డి1- సి.రమేష్ బాబు, S/o లేట్ చింత నారాయణ, వయస్సు 48 సంవత్సరములు, హిందువు, వ్యవసాయం, డోర్ నెంబర్ 14-223-10, మూర్తిపల్లి గ్రామం, కదిరి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.

డి2- సి.శ్రీనివాసులు, S/o లేట్ చింత నారాయణ, వయస్సు 45 సంవత్సరములు, హిందువు, వ్యవసాయం, డోర్ నెంబర్ 14-223-10, మూర్తిపల్లి గ్రామం, కదిరి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.

ఇందుమూలంగా పై 1వ మరియు 2వ ప్రతివాదులకు పై కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు తెలియజేయడం ఏమనగా మీ పై, పైన తెలిపిన వాది పై దావా లోని షెడ్యూల్ ఇంటి విషయముగా, తన హక్కు స్థాపనకు మరియు ఇతర పరిహారములకు మీ పై మరియు ఇతరుల పై వ్యాజ్యం వేసినందున, మీ ఇరువురి హాజరు నిమిత్తము 25-09-2024న ఉదయం 10:30 గంటలకు పై కోర్ట్ లో వాయిదా వున్నది. మీరు ఇరువురు సదరు తేదీన పై కోర్ట్ వారి ఎదుట ఖుద్దున గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరు అయ్యి మీకు గల ఆక్షేపణలు లిఖిత పూర్వకముగా తెలియచేయవలయును లేనంతట, మీ ఇరువురి పై, మీ పరోక్షమున మిమ్మల్ని Ex- పార్టీగా పరిగణించి పై కోర్ట్ వారు తగిన ఉత్తర్వులు చేయుదురని ఇందుమూలంగా సదరు కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు తెలియచేయడం అయినది.

//కోర్టు వారి ఆదేశాల మేరకు //

తేది: 25-09-2024.

ఇట్లు: వాదిపరం వకీలు
N. Sathya Narayana Gupta,
B.Sc., B.L.
Advocate-Notary
Kadiri, Sri Satya Sai District (A.P.)
Cell: 9440017336, 7013412836

మహారాజ రాజశ్రీ సివిల్ జడ్జి,
(సీనియర్ డివిజన్) వారి కోర్టు నందు, కదిరి.
IA. No. 430/2023 in OS No. 37/2023

చింత ఆదిలక్ష్మమ్మ ...అర్జీదారులు - వాది
మరియు
సి.రమేష్ బాబు మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్ - ప్రతి వాదులు

1వ మరియు 2వ ప్రతివాదుల హాజరు కొరకు నోటీసు

డి1- సి.రమేష్ బాబు, S/o లేట్ చింత నారాయణ, వయస్సు 48 సంవత్సరములు, హిందువు, వ్యవసాయం, డోర్ నెంబర్ 14-223-10, మూర్తిపల్లి గ్రామం, కదిరి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.

డి2- సి.శ్రీనివాసులు, S/o లేట్ చింత నారాయణ, వయస్సు 45 సంవత్సరములు, హిందువు, వ్యవసాయం, డోర్ నెంబర్ 14-223-10, మూర్తిపల్లి గ్రామం, కదిరి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.

ఇందుమూలంగా పై 1వ మరియు 2వ రెస్పాండెంట్స్ కు పై కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు తెలియజేయడం ఏమనగా మీ పై, పైన తెలిపిన అర్జీదారురాలు పై దావా లోని షెడ్యూల్ ఇంటి విషయముగా, మీ పై మరియు ఇతరుల పై, దావా ఇంటి లోనికి ప్రవేశించకుండా నిషేధపు ఉత్తర్వులు జారీ చేసి వున్నారు, సదరు ఉత్తర్వులు అమలులో వున్నవి. సదరు అర్జీలో మీ ఇరువురి హాజరు నిమిత్తము 25-09-2024న ఉదయం 10:30 గంటలకు పై కోర్ట్ లో వాయిదా వున్నది. మీరు ఇరువురు సదరు తేదీన పై కోర్ట్ వారి ఎదుట ఖుద్దున గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరు అయ్యి మీకు గల ఆక్షేపణలు లిఖిత పూర్వకముగా తెలియచేయవలయును లేనంతట, మీ ఇరువురి పై, మీ పరోక్షమున మిమ్మల్ని Ex- పార్టీగా పరిగణించి పై కోర్ట్ వారు తగిన ఉత్తర్వులు చేయుదురని ఇందుమూలంగా సదరు కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు తెలియచేయడం అయినది.

//కోర్టు వారి ఆదేశాల మేరకు //

ఇట్లు: వాదిపరం వకీలు
N. Sathya Narayana Gupta,
B.Sc., B.L.
Advocate-Notary
Kadiri, Sri Satya Sai District (A.P.)
Cell: 9440017336, 7013412836

In The Court of The 1st Addl. Junior Civil Judge, Ananthapuram

O.S.No:642/2022

Between:
State Bank of India, Sainagar, Ananthapuramu. ...**Plaintiff**
And
K.Manasa ...**Defendant**

Notice to Defendant

To,
K.Manasa Husband's Name Not Known, Kothacheruvu Village and Mandal, Sri Sathya Sai Dist.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 27/11/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

A.SURESH KUMAR, Advocate,
Ananthapuramu.Cell:9440204098

కాలుష్య రహిత సమాజమే లక్ష్యం : కలెక్టర్

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

కాలుష్య రహిత సమాజమే లక్ష్యంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ టిఎస్ చేతన్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులకు ఆయన దిశ దశ నిర్దేశం చేశారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఒ కొండయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో అధికారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వచ్చిన వినతులను క్షేత్రస్థాయిలో పరిష్కరించి పరిశీలించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన వార్తలను పరిశీలించాలన్నారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య ఉండకూడదన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఓటర్ల జాబితా సవరణపై బిఎల్ఓ లు ఇంటింటికి వెళ్లి సక్రమంగా నమోదు చేస్తున్నారా లేదా అన్న విషయాలు ఆర్డీవో, తహశీల్దార్లు పర్యవేక్షించాలన్నారు. నమోదు ప్రక్రియ ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి పట్టణంలోని స్థానిక ఎస్టి ఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అత్యాధునిక రసాయన శాస్త్ర ప్రయోగశాలను ప్రిన్సిపల్ డాక్టర్ స్మిత బుధవారం ప్రారంభించారు. ఈ ప్రయోగశాల స్థాపనకు కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పరిశోధన సంస్థ అయిన డిఎస్‌టి- ఎస్ఇఆర్‌బి నుండి సుమారు రూ. 28 లక్షల విలువైన ప్రాజెక్ట్‌ను సాధించిన రసాయన శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ యువి. సుబ్బారెడ్డిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. సాధారణంగా ఇటువంటి ప్రాజెక్టులు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఐఐటీలలో జరుగుతూ ఉంటాయి. అలాంటిది డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తూ ఇలాంటి గొప్ప ప్రాజెక్టుని సాధించటం ప్రధాన పరిశోధకుడు డాక్టర్ యువి సుబ్బారెడ్డి కృషిని తెలియజేస్తుంది. ఈసందర్భంగా యువి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముందుగా ఈ ప్రాజెక్టును మంజూరు చేసిన డిఎస్‌టి- ఎస్ఇఆర్‌బి ఇండియాకు కృతజ్ఞతలు తెలిపారు. గోల్డ్ కాంప్లెక్స్ ను ఉపయోగించి యాంటీ ఫంగల్ యాంటీ బ్యాక్టీరియా యాంటీ క్యాన్సర్ గుణాలు కలిగిన ఔషధాలను తయారు చేయటానికి ఉపయోగపడే రసాయన ప్రక్రియలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రయోగం విజయవంతమయితే బయోలాజికల్ యాక్టివిటీ కలిగిన అనేక సహజ ఉత్పత్తులను తయారు చేయటంలో ముందడుగు వేసినట్లు అవుతుందని తెలిపాడు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

పాండురంగప్ప

ప్రజాశక్తి - మడకశిర

గడిచిన మూడు నెలల్లో నియోజకవర్గాన్నిఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఎంతో అభివృద్ధి చేశారని బీసీ సాధికారిక కుంచిటి ఒక్కలిగా రాష్ట్ర కన్వీనర్ వియ్యం పాండురంగప్ప తెలిపారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, ,నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి బాటలో పయణిస్తోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి వీరు చేస్తున్న కృషిని చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అనవసర ఆరోపణలు మాని నియోజకవర్గ అభివృద్ధికి తగిన సూచనలు ఇవ్వాలని హితవు పలికారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు : నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చేసిన అభివృద్ధి చూసి ఓర్వలేక వైసిపి నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి విమర్శించారు. బుధవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం బాలాజీ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వంద రోజులలో నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుకెళ్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కన్వీనర్లు లక్ష్మీనారాయణ, మనోహర్, బేకర్లపల్లి రవికుమార్, కోట్ల రంగయ్య గౌడ్, నాగరాజు, పుల్లయ్య చౌదరి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న శ్రీనివాసమూర్తి

20న జిల్లా స్థాయి హిందీ భాష దినోత్సవం

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

ఈనెల 20వ తేదీన హిందీ భాషా దినోత్సవాన్ని పెనుకొండ ఆర్యవైశ్య కళ్యాణమంటపంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు హిందీ దివస్ -2024 కన్వీనర్ జాబిలి చాంద్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హిందీ భాష దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులు బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ,హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె.పార్థ సారథి ,జిల్లా కలెక్టర్ టియస్.చేతన్, జిల్లా విద్యాశాఖాధికారిని మీనాక్షి తదితరులు హాజరువుతున్నట్లు తెలిపారు. హిందీ భాషకు అంకితమై పదవీ విరమణ పొందిన సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సన్మానిస్తున్నట్లు తెలిపారు.

వరద బాధితులకు సాయం

అంగన్వాడీలు సేకరించిన దుస్తులు

ప్రజాశక్తి - తలుపుల

విజయవాడ వరద బాధితులకు తమ వంతు సహాయంగా సిఐటియు అనుబంధ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బట్టలు సేకరించినట్లు యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాబున్నీసా తెలిపారు. వీటిని బాధితులకు అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు రమాదేవి, రజియా, అశ్విని, సుజాత, శివలక్ష్మి, సునీత, లలిత తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : విజయవాడ వరద బాధితుల కోసం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద కమ్మవారిపల్లికి చెందిన టిడిపి యువ నాయకుడు ఊరు వాకిలి సురేష్ నాయుడు సాయం అందించారు. ఈ మేరకు ఆయన మంత్రి లోకేష్ కు లక్ష రూపాయల విలువైన చెక్కు ను అందజేశారు. బుధవారం విజయవాడలోని లోకేష్ క్యాంపు కార్యాలయంలో ఈ చెక్కును అందజేశారు. గతంలో లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసినప్పుడు లోకేష్ వెంట పాదయాత్రలో పాల్గొన్న ఊరివాకిలి సురేష్ నాయుడు వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం యువత ముందుకు రావడం అభినందనీయమని లోకేష్ పేర్కొన్నాడన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు గజ్జల వెంకట రాముడు పాల్గొన్నారు.

నేడు పుట్టపర్తిలో అన్న క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తిలో గురువారం అన్నాక్యాంటిన్‌ను ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రారంభించనున్నారని టిడిపి స్థానిక కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువడింది. అంతేకాకుండా నియోజకవర్గంలోని కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి మండలంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయా మండలాలలో ఎమ్మెల్యే రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేయనున్నారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణ పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న ముమ్మినేని రమేష్ చౌదరి అలియాస్ మారుతి అలియాస్ రమేష్‌ను అరెస్టు చేసి పది ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ కెవి. మహేష్ తెలిపారు. పుట్టపర్తి మండలం పెద్ద కమ్మవారి పల్లికి చెందిన రమేష్ చౌదరి తాగుడుకు బానిసై కుటుంబ సభ్యులు, స్నేహితుల వద్ద డబ్బులు డిమాండ్ చేసేవాడు. అయితే డబ్బులు ఎవరూ ఇవ్వకపోవడంతో ఎలాగైనా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. దీంతో దొంగతనాలు చేయడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించి జల్సాలు చేయవచ్చుని భావించి ఈ దిశగా ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో బుధవారం పక్కాగా అందిన సమాచారంతో రమేష్ చౌదరిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించాడని డీఎస్పీ తెలిపారు. ఈ దాడుల్లో సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, ఆంజనేయులు, జనార్ధన్ లతోపాటు హెడ్ కానిస్టేబుళ్లు సత్యనారాయణ, సునీల్ నాయక్ , మహేష్, కానిస్టేబుళ్లు రాము, రంగస్వామిలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగిస్తే కేసులు

ప్రజాశక్తి - బత్తలపల్లి

ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించినా, ప్రభుత్వ వస్తువులను దొంగలించినా కేసులు నమోదు చేయిస్తామని ఈవోఆర్డీ దివాకర్, ఎంపీడీవో సాయి మనోహర్ హెచ్చరించారు. బుధవారం స్థానికఎంపీడీవో కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పలు పంచాయతీలలో గత కొన్ని రోజులుగా పంచాయతీ వాటర్ స్కీములకు సంబంధించిన పైపులు, స్టార్టర్లు కేబుల్ వైర్లు చోరీకి గురవుతున్నాయన్నారు. ఈ చోరీలపై ఆయా పంచాయతీ కార్యదర్శులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించినట్లు తెలిపారు. ఆయా పంచాయతీ పరిధిలోని గ్రామాలలో ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన ప్రభుత్వ వస్తువులు దొంగలించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరిస్తూ దండోరా వేయించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించామన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

ప్రజాశక్తి - నల్లచెరువు

నల్లచెరువు పోలీస్ స్టేషన్‌ను కదిరి డీఎస్పీ శివ నారాయణస్వామి, రూరల్ సిఐ నాగేంద్ర బుధవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు పోలీసుల పనితీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

ప్రజాశక్తి -నంబుల పూలకుంట

మండల పరిధిలో ఏలాంటి అనుమతి లేకుండా మట్టి గాని ఇసుక గాని అక్రమంగా తరలించిస్తేకఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ నరేంద్రకుమార్ హెచ్చరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

కలెక్టర్‌ను కలిసిన అదనపు ఎస్పీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆర్ల శ్రీనివాసులు బుధవారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలు నెలకొల్పడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌కి ఉమ్మడి జిల్లా యువకులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి పట్టణానికి చెందిన బాదుల్లా దర్శకునిగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసిన హార్రర్ వెబ్ సిరీస్ ఇగ్బోకు బెస్ట్ షార్ట్ ఫిలిం డైరెక్టర్ అవార్డుకు నామినేట్ అయ్యాడు. అదేవిధంగా అంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం నూతిమడుగు గ్రామం చెందిన కే కార్తీక్ అనే యువకుడు దర్శకునిగా మహా శివ అనే ఒక షార్ట్ ఫిల్మ్ తీశాడు. 30 రోజులలో ఆ షార్ట్ ఫిల్మ్‌ను నిర్మించాడు. ఈ రెండు లఘు చిత్రాలు అవార్డుకు నామినేట్ అయ్యాయి. ఇండియన్ ఫిలిం మేకర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ ఫీలింగ్ ఫెస్టివల్ ఆఫ్ ఒడిస్సా లో అక్టోబర్ 17న వీరిద్దకి అవార్డు ప్రధానోత్సవం జరుగుతుందనిఇండియన్ ఫిలిం మేకర్ అసోసియేషన్ వారు వారి వెబ్సైట్ ద్వారా అధికారికంగా ప్రకటించారు.

22న రక్తదాన శిబిరం

ప్రజాశక్తి బత్తలపల్లి

టిడిపి ధర్మవరం ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పుట్టినరోజును పురస్కరించుకుని తెలుగు యువత ఆధ్వర్యంలో ఈనెల 22న రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. బత్తలపల్లిలోని ఆర్కే కళ్యాణమండపంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతీ యువకులు ఉత్సాహవంతులు ఈ శిబిరంలో రక్తదానం చేయవచ్చునని టిడిపి నేతలు పేర్కొన్నారు.

ప్రజారోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి - గుడిబండ

మండలంలోని కేకే పాలెం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహారం, ప్రజారోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్వాడీ కార్యకర్త వనిత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఉపాధ్యాయులు లక్ష్మీ నరసప్ప, మాజీ ఎంపీటీసీ ప్రకాష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్లలో గర్భిణులకు, బాలింతలకు, ప్రీ స్కూల్ పిల్లలకు అందించే పౌష్టికాహారం గురించి వివరించారు. అనంతరం బాల సంజీవని కిట్స్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తిప్పేస్వామి, వినయ్, శశి కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - గుడిబండ

ఈనెల 19, 20,వ తేదీన గుడిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి. పోటీల ఎంపికను నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ రవిచంద్ర కుమార్ తెలిపారు.ఈ పోటీల ఎంపిక స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ గోవిందప్ప,మండల కోఆర్డినేటర్ సాయికృష్ణ, అజురిద్దీన్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేట్, ఎయిడెడ్ కేజీబీవీ ఎం జె పి ఆదర్శ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఈ ఎంపికలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు. అండర్ 14, 17 విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, యోగా, అథ్లెటిక్స్, చెస్, బ్యాడ్మింటన్, నందు సెలెక్షన్లు జరుగునున్నట్లు ఆయన తెలిపారు.

అంగన్వాడీ కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి - గాండ్లపెంట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సిడిపిఒ గంగరత్నమ్మ బుధవారం తనికీ చేశారు. ఈసందర్భంగా ఆమె రికార్డులు, హాజరు పట్టికను పరిశీలించారు. సమయపాలన పాటించాలని అంగన్వాడీ కార్యకర్తలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మావతి, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు లక్ష్మీదేవి, అంగన్వాడీ కార్యకర్త రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

మండల స్థాయి క్రీడా పోటీలను గురువారం నుంచి ఈనెల 20 వరకు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒలు సురేష్, రమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణిచ మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పీడీ గోపీనాథ్ తెలిపారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించే ఈ బాలబాలికల పోటీల్లో అండర్ 14, 17 విభాగాలలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ టోర్నమెంట్లో మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు.

రాయితీతో విత్తన ఉలవలు పంపిణీ

ప్రజాశక్తి -మడకశిర

ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా అర్హులైన రైతులకు ఆయా రైతు సేవ కేంద్రాల్లో 80 శాతం రాయితీతో ఉలవ విత్తనం పంపిణీ చేస్తున్నట్లు రొళ్ల ఎఒ రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వేరుశనగ సాగు చేయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలని కోరారు.

ఓబులదేవరచెరువు : మండలంలోనిఅన్ని రైతు సేవా కేంద్రాల్లో అర్హులైన రైతులకు 80 శాతం సబ్సిడీతో ఉలవ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ తెలిపారు. ప్రత్యామ్నాయ విత్తనాలు కావలసిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో ఆర్‌బికె సిబ్బందిని సంప్రదించాలని కోరారు.